HSIL

**PRESS MONITOR**

Publication : Eenadu
Edition : Hyderabad
Date : February 22, 2017

# రూ.300 కోట్లతో హెచ్‌ఎస్‌ఐఎల్ కొత్త ప్లాంట్లు

## విపణిలోకి కొత్త కూలర్లు

**ఖైరతాబాద్, న్యూస్‌టుడే:** హిండ్‌వేర్ బ్రాండ్‌తో కూలర్లను విక్రయిస్తున్న హెచ్‌ఎస్‌ఐఎల్ దాదాపు రూ.300కోట్లతో జాతీయ స్థాయిలో మూడు ప్లాంట్లను ఏర్పాటు చేస్తోందని ఆ సంస్థ వీసీఎండీ సందీప్ సొమాని తెలిపారు. కూలర్ల ఉత్పత్తి ప్లాంట్లను ఒకటి తెలంగాణలోని బీబీనగర్‌లో, మరోటి హరియాణాలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. మరో పైపుల ప్లాంటూ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. బీబీనగర్ ప్లాంట్ దాదాపు రూ.వంద కోట్ల నుంచి రూ.150కోట్లతో సిద్ధం కానుందని తెలిపారు. మంగళవారం ఇక్కడ హెచ్‌ఎస్‌ఐఎల్ రూపొందించిన నూతన ఎయిర్ కూలర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సందీప్ సొమాని మాట్లాడుతూ జాతీయ స్థాయిలో తమ ఉత్పత్తుల వాటా 17శాతం ఉండగా దక్షిణాదిలో 55శాతం ఉందన్నారు. తమ అత్యాధునిక ఎయిర్ కూలర్లలో మార్చుకోగల కలర్‌ఫుల్ ఫ్రంట్ ప్యానల్స్ రూపొందించినట్లు, ఈ విధానం దేశంలోనే ప్రథమమని వివరించారు.